క్లుప్తంగా

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

సైదాపూర్: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం సర్వసభ్య సమావేశం జరిగింది. మండలంలో తాగునీటి ఎద్దడి నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి సూచించారు. సర్పంచుల పదవీకాలం ముగియడంతో గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి, మండల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం


నగదు అందిస్తున్న ఎంపీపీ పావనివెంకటేశ్

ఇల్లందకుంట: మండలంలోని బూజునూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను బుధవారం ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేష్ పరామర్శించి రూ.5000 నగదు, 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ ఎగ్గడి జగన్, మల్లయ్య ఐలయ్య, దశరథం, శ్రీనివాస్, రాజు, తిరుపతి ,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత


బియ్యం అందిస్తున్న పొన్నం అనిల్ గౌడ్

తిమ్మాపూర్: మండలంలోని మన్నెంపల్లి గ్రామానికి చెందిన మోతె మల్లమ్మ ఇటీవల పాముకాటుతో మృతి చెందగా ఆమె కుటుంబాన్ని మన్నెంపల్లి మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్ పరామర్శించారు. అనంతరం ఆమె కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు నాంపల్లి శంకర్, కొలిపాక రాజమౌళి, నార్ల అశోక్, గుర్రం జగదీశ్, బిసపల్లి బాలయ్య, గుంటి రామచంద్రం, రావుల మల్లేశం, భౌతు గంగాధర్, నాంపల్లి తిరుపతి, బూడిద కిషోర్, గోదారి కుమార్, ఎండి అబ్బాస్, దరిపల్లి వేణు కుమార్, ఇజ్జిగిరి కనుకయ్య, నాంపల్లి జగన్, నాంపల్లి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

'సమాచారం లేకుండా నియామకమెలా చేస్తారు'?

చిగురుమామిడి: మండలంలోని సీపీఐ బొమ్మనపల్లి గ్రామశాఖ కార్యదర్శిగా అందె సంపత్‌ను సమాచారం ఇవ్వకుండా ఎలా ఎంపిక చేస్తారని సీపీఐ మాజీ గ్రామకార్యదర్శి మామిడి సంపత్ ఆరోపించారు. బుధవారం చిగురుమామిడిలో మాట్లాడారు. తనను ఎంపిక చేసి ఐదు నెలలు కూడా పూర్తి కాలేదని, పదవీలో ఉండగానే మరో వ్యక్తిని సీపీఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి ఎలా ఎంపిక చేస్తారని విమర్శించారు. పదేళ్లుగా గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషిచేశానని, పార్టీని అప్రతిష్టపాలు చేసే పనులు చేయలేదన్నారు. వార్డు సభ్యుడిగా గ్రామాభివృద్ధికి కృషిచేసి చాలా మంది కార్యకర్తలను పార్టీ పక్షాన కాపాడిన తనను అవమానించడం సబబుకాదన్నారు. ఈ విషయంపై లక్ష్మారెడ్డిని వివరణ కోరగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నాడని, ఫోన్ చేసినా, ఇంటికి వెళ్లినా రెస్పాన్స్ కాకపోవడంతోనే కొత్త కార్యదర్శిని ఎంపిక చేశామన్నారు. పార్టీ సభ్యత్వం డబ్బులు కూడా ఇప్పటి వరకు సంపత్ ఇవ్వలేదన్నారు.

కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు


కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేటలో బుధవారం బీఆర్‌ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్ గెలుపు కోసం నాయకులు ఇంటింటా తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ఉపాధి కూలీల వద్దకు వెళ్లి కరపత్రాలను అందజేసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అనంతరం కూలీలకు మజ్జిగ ప్యా కెట్లు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రాజేందర్ రెడ్డి, మల్లేశం, హరికృష్ణ, మల్లేశం, అశోక్, రమేష్, సురేష్, మధు, రవి పాల్గొన్నారు.

నియామకం

చొప్పదండి: కాంగ్రెస్ పార్టీ చొప్పదండి పట్టణ శాఖ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పాలూరి ప్రసాద్‌ను నియమిస్తూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బుధవారం నియామక పత్రం అందజేశారు. తన నియామకానికి కృషి చేసిన కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, ముద్దం తిరుపతి, కొట్టె అశోక్‌కు ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.


రామడుగు: గోపాల్‌రావుపేటలో జెండావిష్కరణ


ఇల్లందకుంట: జెండా ఎగురవేస్తున్న నాయకులు


జమ్మికుంట: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు


చిగురుమామిడిలో..


జమ్మికుంట: బియ్యం పంపిణీ చేస్తున్న లింగయ్య

ఘనంగా మే డే

సాక్షి నెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో బుధవారం మే డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్మికులు స్వీట్లు పంపిణీ చేసి ఎర్రజెండాలను ఆవిష్కరించారు. కార్మికులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. జమ్మికుంట పట్టణంలో ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని జయ బోర్‌వెల్స్ అధినేత తూర్పాటి లింగయ్య మారుతినగర్‌లోని పేద కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం లింగయ్య మాట్లాడుతూ.. సామాజిక సేవలో భాగంగా తనవంతుగా పేదలకు సేవ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం నంది అవార్డు గ్రహీత ప్రభు లింగయ్యను శాలువాతో సన్మానించారు. కార్మిక చట్టాల పరిరక్షణ కోసం చికాగో అమరుల పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని పలువురు పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వ పాలనలో దేశాభివృద్ధి వందల ఏళ్ల వెనక్కి వెళ్లిందన్నారు. చికాగోలో ఎనిమిది గంటల పని విధానం అమలు కసం వేలాది మంది కార్మికులు నిరసన చేపట్టగా అప్పటి ప్రభుత్వం జరిపిన కాల్పుల్లో కొందరు వీరమరణం పొందారని వారి స్ఫూర్తితోనే ఏటా మేడే జరుపుకుంటున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను క్రోడికరించి కేవలం 4 చట్టాలుగా చేసి కార్మికుల ప్రయోజనాలను అడ్డుకుంటుందని, ప్రజా,కార్మిక వ్యతిరేక బీజేపీ ప్రభుత్వానికి ఎంపీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. మేడే వేడుకల్లో ఆయా పార్టీల, వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


హుజూరాబాద్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో..


శంకరపట్నం: కేశవపట్నంలో


గన్నేరువరం: గునుకులకొండాపూర్‌లో..

డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా

వీణవంక: వేసవిలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా వినియోగదారులకు నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్(ఎస్‌ఈ)వడ్లకొండ గంగాధర్ సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను బుధవారం తనిఖీ చేశారు. సబ్‌స్టేషన్‌లోని బ్రేకర్‌కు, కెపాసిటర్ బ్యాంక్‌ను మరమ్మతు చేయించాలని డీఈని ఆదేశించారు. జిల్లాలో గత వేసవి కంటే ఈసారి 3మిలియన్ యూనిట్ల లోడు అదనంగా పెరిగిందని, లోవోల్టేజీ సమస్య లేకుండా విద్యుత్ సరఫరా చేస్తామన్నారు. విద్యుత్ సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి వినియోగదారులకు సేవలు అందించాలని, ఎట్టి పరిస్థితుల్లో సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఏబీ స్విచ్‌లు ఏర్పాటు చేస్తే లైన్‌లో బ్రేక్‌డౌన్ అయినప్పుడు త్వరగా గుర్తించడం, తక్కువ సమయంలో విద్యుత్‌ను పునరుద్ధరించవచ్చని తెలి పారు. మండలంలో గతంలో కంటే 11కేవీ ట్రిప్పింగ్ సమస్య తగ్గిందని, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం వంటి సమస్యలు లేవని సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో హుజూరాబాద్ డివిజనల్ ఇంజినీర్ లక్ష్మారెడ్డి, ఏడీఈ రాజేందర్, ఏఈ త్రిమూర్తి, సబ్‌ఇంజినీర్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

'డబుల్ ఇంజిన్ సర్కారు రాబోతోంది'

చొప్పదండి: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినట్టుగానే కేంద్రంలోనూ అధికారంలోకి రాబోతోందని, డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పడనుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని చాకుంట, వెదురుగట్ట, భూపాలపట్నం గ్రామాల్లో బుధవారం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. చొప్పదండి నియోజకవర్గానికి చెందిన వ్యక్తికి మద్దతు పలకాలని కోరారు. అనంతరం రాగంపేటలో వడదెబ్బతో మృతి చెందిన రైతు రాజేశం కుటుంబాన్ని పరామర్శించి రూ.పదివేలు, ఆర్నకొండకు చెందిన భోగ లత మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.ఐదు వేల ఆర్థిక సాయం అందించారు. వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, కాంగ్రెస్ నాయకులు పద్మాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజేశం పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

మండలంలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు వైస్ ఎంపీపీ మునిగాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్‌లో చేరగా ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు నారాయణగౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాచర్ల జయంత్, ఏఎంసీ డైరెక్టర్ బైరగోని ఆనంద్‌గౌడ్, బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు మాచర్ల ఎల్లయ్య, బత్తిని ప్రభాకర్, మడిపల్లి బాబు, మునిగాల అంజయ్యగౌడ్, చేపూరి మల్లేశ్ కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మునిగాల చందు పాల్గొన్నారు.


కాంగ్రెస్‌లో చేరుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

హామీలు అమలు చేయలేక పూటకో మాట

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి

జమ్మికుంట: ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి పూటకో మాట మాట్లాడుతున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో మాట్లాడారు. గుండు, అరగుండు అంటూ సీఎం స్థాయిలో వ్యాఖ్యానించిన సంస్కారం రేవంత్‌రెడ్డిదేనని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలను తప్పుదోవ పట్టించడానికి మార్గాలను వెతుకుంటున్నారని, రుణమాఫీ ఎగ్గొట్టేందుకు ఆగస్టు 15 అంటున్నారని, దేశప్రజలు కాంగ్రెస్‌ను తిరస్కరించే పరిస్థితి వచ్చిందన్నారు. అరవై ఎళ్ల పాలనలో కాంగ్రెస్ రాజ్యాంగానికి తూట్లు పొడిచిందని, రిజర్వేషన్లపై తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. కాంగ్రెస్ మాటలతో మోసపోకుండా బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్‌కు ఓటేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రభారి విజయచందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్‌రావు, నియోజకవర్గ కన్వీనర్ గౌతమ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మల్లేశ్, మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీనివాస్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి ఠాగూర్ రాజేష్, జడల శ్రీనివాస్, పల్లపు రవి, కొమ్ము అశోక్, కైలాసకోటి గణేష్, కొండల్‌రెడ్డి, కోరే రవీందర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి

బీజేపీలో పలువురి చేరిక

మానకొండూర్: మండలంలోని కొండపల్కల గ్రామానికి చెందిన పలువురు బీజేపీలో చేరారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, ఎంపీటీసీ గుర్రాల వెంకటరెడ్డి, రంగు సంపత్ ఆధ్వర్యంలో కొండపల్కల గ్రామానికి చెందిన కుమ్మరి సంఘం అధ్యక్షుడు సంపత్, తదితరులు బీజేపీలో చేరారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రావుల శంకరాచారీ, మండల కిసాన్ మోర్చ అధ్యక్షులు అడప రవి, వాసాల భానుచందర్ పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న బాల్యమిత్రులు

మానకొండూర్: మండల కేంద్రంలో కరీంనగర్–వరంగల్ జాతీయ రహదారి పక్కన ముంజంపల్లి గ్రామానికి చెందిన బాల్యమిత్రులు బుధవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున ప్రయాణికులు, గ్రామస్తుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో కై రి తిరుపతిగౌడ్, కొమురయ్య, శివశంకర్, సుధాకర్‌రెడ్డి, సురేందర్, ఎల్లయ్య, నర్సింహ్మాచారి పాల్గొన్నారు.

హాకీ శిక్షణ శిబిరం ప్రారంభం

హుజూరాబాద్: పట్టణంలోని హైస్కూల్ గ్రౌండ్‌లో సమ్మర్ హాకీ కోచింగ్ క్యాంపును బుధవారం ప్రారంభించారు. కార్యక్రమానికి హాకీ జిల్లా ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్ హాజరై క్రీడాకారులనుద్దేశించి మాట్లాడారు. వేసవి సెలవులను వృథా చేసుకోవద్దని, హాకీలో అద్భుతంగా రాణించాలన్నారు. కార్యక్రమంలో హుజూరాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, క్లబ్ సెక్రటరి ఉమ మహేశ్వర్, సేవ్ ది ట్రీస్ అధ్యక్షుడు రవీందర్,కోచ్ తిరుణహరి శ్రీనివాస్, సీనియర్ హాకీ క్రీడాకారులు ఉన్నారు.

వీణవంక: మండలంలోని మామిడాలపల్లి గ్రామంలో జిల్లా యువజన క్రీడాశాఖ ఆధ్వర్యంలో ఉచిత తైక్వాండో శిక్షణ శిబిరం బుధవారం ప్రారంభమైంది. హై స్కూల్ హెచ్ఎం శోభారాణి చేతుల మీదుగా ప్రారంభమైన శిబిరం 31వరకు కొనసాగుతుందని కోచ్ బావు సంపత్ తెలిపారు. ఉదయం, సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు కోచింగ్ ఇస్తామని అవకాశాన్ని మండల క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోచ్ సూచించారు.

జమ్మికుంట కళాశాల అధ్యాపకురాలికి డాక్టరేట్


స్వరూపరాణి

హుజూరాబాద్/జమ్మికుంట: జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ హుజూరాబాద్ పట్టణానికి చెందిన వకుళాభరణం స్వరూపరాణికి కాకతీయ విశ్వవిద్యాలయం జంతుశాస్త్ర విభాగంలో డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ప్రొఫెసర్ రవీందర్‌రెడ్డి పర్యవేక్షణలో ఓ అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ పొందారు. జమ్మికుంట కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజశేఖర్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రెడ్డి, స్టాఫ్ సెక్రెటరీ డాక్టర్ రామ్మోహన్ రావు, అధ్యాపకులు ఈశ్వరయ్య, శ్రీలత, సువర్ణ, పీడీ సుజాత, మహేందర్‌రావు, ఎంబడి రవి, రవిప్రకాశ్, సుష్మ, రవీందర్, శ్రీనివాస్, మమత, భీమారావు, కుటుబ సభ్యులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

రైతుల చావుకు బీజేపీనే కారణం

వీణవంక: నల్ల చట్టాలను తెచ్చి 750 మంది రైతుల చావుకు బీజేపీ కారణమైందని, దేశాన్ని దోచుకోవడమే బీజేపీ లక్ష్యమని సీఐటీయూ హమాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు పిల్లి రవియాదవ్ అన్నారు. మే డే సందర్భంగా మండలంలోని ఎల్బాక గ్రామంలో సీఐటీయూ జెండాలు ఎగరవేశారు. అదేవిధంగా బేతిగల్, వీణవంక గ్రామాలతో పలు గ్రామాలలో మేడేను కార్మికులు ఘనంగా జరుకున్నారు. జీఎస్టీ రూపంలో బీజేపీ ప్రభుత్వం పిల్లలు తాగే పాలు నుంచి నిత్యావసర వస్తువులపై 18శాతం జీఎస్టీ వసూళ్లు చేసి పేదలను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కార్యక్రమంలో బేతిగల్ మాజీ సర్పంచ్ మోరే సారయ్య, గొట్టిముక్కుల రవీందర్ రావు, సుధకర్, తిరుపతి, తదితరులు ఉన్నారు.

మామిడితోటలో మంటలు



చొప్పదండి: మండలంలోని చొప్పదండి, మల్లన్నపల్లి శివారులోని మామిడితోటలో మంటలు చెలరేగడంతో రెండు ఎకరాల్లోని మొక్కలు కాలిపోయాయని బాధితుడు లోక వంశీధర్‌రెడ్డి వాపోయాడు. బుధవారం సాయంత్రం సమీపంలోని రైసుమిల్లు నుంచి మామిడితోట వరకు మంటలు వ్యాపించాయి. సమీప రైతులు అగ్నిమాపకశాఖ అధికారులకు సమాచారం అందించగా ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పేశారు. సుమారు రూ. ఐదులక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు విలపించాడు.

జీపీ సిబ్బందికి నిత్యావసర సరుకులు

రామడుగు: మండలంలోని వెలిచాల గ్రామానికి చెందిన యువకుడు దైవాల శ్రీనివాస్ తన జన్మదినం పురస్కరించుకొని బుధవారం గ్రామ పంచాయతీ సిబ్బందికి నిత్యావసర సరుకులు అందజేశారు. జీపీ కార్మికులతో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తిమ్మాపూర్: మండలంలోని పొలంపల్లి ప్రభుత్వ పాఠశాల 2003–04 పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా ఒకచోట కలిసి చదువుకున్న రోజులను గుర్తు చేసుకుంటూ సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. మృతిచెందిన ఉపాధ్యాయులు, స్నేహితులకు నివాళి అర్పించారు. గురువులను సన్మానించారు.

అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ


మన్మోహన్‌రావుకు కాంగ్రెస్ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

గన్నేరువరం: అన్నివర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావుకు మద్దతుగా మండలకేంద్రంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చెరువులో పనులు చేస్తున్న ఉపాధి కూలీల వద్దకు వెళ్లి చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్ నాయకులు మాజీ జెడ్పీటీసీ జువ్వాడి మన్మోహన్‌రావు, మాజీ సర్పంచ్ పీచు చంద్రారెడ్డి, వివిధ కూలీ సంఘాల నాయకులు, తదితరులు కాంగ్రెస్‌లో చేరగా కవ్వంపల్లి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లారెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనాథ్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు అనిల్, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్, గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, కటకం తిరుపతి పాల్గొన్నారు.

ప్రభుత్వ సంస్థలు ప్రైవేట్ పరం

మానకొండూర్: ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తున్న బీజేపీని గద్దె దింపాలని ఎమ్మెల్యే అన్నారు. ముంజంపల్లిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన దళిత సమ్మేళన సమావేశంలో మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం గద్దెనెక్కితే రాజ్యాంగాన్ని మార్చేస్తుందని, కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాజేందర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు గసిగంటి సంపత్, రవీందర్, కె. శంకర్, నరేష్, సాయిచంద్, అశోక్, సంపత్ పాల్గొన్నారు.

పదేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యం

ప్రధాని నరేంద్ర మోదీ పదేళ్లపాలనలో అభివృద్ధి శూన్యమని ఎమ్మెల్యే అన్నారు. మండలంలోని గంగిపల్లి, కొండపలకల, పచ్చునూరు ,అన్నారం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత ఐదు గ్యారంటీలు అమలు చేశామని, కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్‌కుమార్ ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని, ఆగస్టులో రెండు లక్షల రుణమాఫీ, జూన్ 15న నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. గంగిపల్లి ,కొండపల్కల గ్రామాలకు ఆర్టీసీ బస్సు ట్రిప్పుల సంఖ్య పెంచుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందగిరి రవీందాచ్రారి, ఎంపీపీ ముద్దసాని సులోచన, తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే


చిగురుమామిడి: ఎన్నికల ప్రచారంలో రవీందర్


కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రణవ్

చిగురుమామిడి: కేంద్రంలో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఏఐసీసీ అగ్రనేత రాహూల్ గాంధీ ఉపప్రధాని అవుతారని జెడ్పీ ఫ్లోర్ లీడర్, జెడ్పీటీసీ గీకురు రవీందర్ ధీమా వ్యక్తం చేశారు. చిగురుమామిడి కాంగ్రెస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు ఓటువేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి అనూహ్యమైన ఆదరణ లభిస్తోందన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ప్రవీణ్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ నివాస గృహంలో కందుగుల మాజీ సర్పంచ్ ఎండీ నూరుల్లా, బీజేపీ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మాదం సమ్మయ్య, మాజీ వార్డు మెంబర్లు వీరబోయిన రవీందర్, ఎండీ సర్వర్, ఎండీ షహీద్ కాంగ్రెస్‌లో చేరారు. ప్రణవ్ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు కొ ల్లూరు కిరణ్, తాళ్లపల్లి రమేష్, జనార్దన్‌రెడ్డి ఉన్నారు.

పది ఫలితాల్లో 'ట్రినిటి' ప్రభంజనం


10 జీపీఏ సాధించిన విద్యార్థిని అభినందిస్తున్న మనోహర్‌రెడ్డి తదితరులు

పెద్దపల్లిరూరల్: ట్రినిటి పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ప్రభంజనం సృష్టించారు. నూరుశాతం ఫలితాలు సాధించడంతోపాటు 29 మంది 10జీపీఏ సాధించి జిల్లాలో అగ్రస్థానంలో నిలిచారు. మరో 180 మంది 9.0 జీపీఏ కన్నా అధిక మార్కులు సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను మాజీ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, విద్యాసంస్థల చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి అభినందించారు. ప్రిన్సిపాల్ రమేశ్, వైస్‌ప్రిన్సిపాల్ కుమారస్వామి ఉన్నారు.

గాయత్రీ విద్యార్థుల హవా...

పట్టణంలోని గాయత్రీ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. గడ్డం అభిరాం 9.8 జీపీఏ, సాక్షిత 9.7, వర్షిని 9.0 జీపీఏ సాధించారు. మంచిమార్కులు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజని, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, లింగేశ్వర్ తదితరులు అభినందించారు.

విద్యార్థులకు అభినందన


అభినందిస్తున్న ప్రిన్సిపాల్ సంపత్, అనిత, టీచర్లు


విద్యార్థులను అభినందిస్తున్న నరేందర్‌రెడ్డి


విద్యార్థులను అభినందిస్తున్న మునీందర్

తిమ్మాపూర్: ఇంటర్మీడియట్, పదోతరగతి ఫలితాల్లో తిమ్మాపూర్‌లోని మైనారిటీ గురుకుల కళాశాల, పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనపరిచారని ప్రిన్సిపాల్ పిడిశెట్టి సంపత్ తెలిపారు. బుధవారం అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లెక్చరర్ కిన్నెర అనిత, ఉపాధ్యాయులతో కలిసి అభినందించారు.

రామడుగు: పదో తరగతి ఫలితాల్లో మండలంలోని గోపాల్‌రావుపేట అల్ఫోర్స్, అక్షర పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. విద్యార్థులను అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి. నరేందర్‌రెడ్డి, అక్షర స్కూల్ చైర్మన్ మినుకుల మునీందర్ అభినందించారు. అల్ఫోర్స్ స్కూల్ విద్యార్థులు బొమ్మెన జాహ్నవి, కల్లెం జాహ్నవి, గంద్ర అరవింద్, చాడ స్రావ్య, నారెడ్డి వర్షిత, కుర్ర శ్రీమన్య, జూపాక సిరిచందన 10 జీపీఏ సాధించారని, వందశాతం ఉత్తీర్ణులయ్యారని నరేందర్ రెడ్డి తెలిపారు. అక్షర స్కూల్ విద్యార్థులు కె. తేజశ్రీ,డి.హారిక, డి. అక్షిత 10జీపీఏ సాధించినట్లు మునీందర్ తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మినుకుల రాధ, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.